# 20

## ఆత్మ నివసించు గృహము ...

# గృహములో విశ్వాసము

## (గలతీయులకు 5:22, 23)

చాలా సులభముగా గృహములు ముక్కలగుచూ, విడాకులు సంభవించుచున్న ఈ ప్రస్తుత యుగములో ఎట్లు "నా వివాహం చిరకాలము నిలిచియుండును?"; "ఎలా నా గృహము సంతోషముగా ఉండగలదు?"; "ఎలా నా కుటుంబ సంబంధ బాంధవ్యాలు సంపూర్ణమగును?" అనే ప్రశ్నలకు ఆశతో సమాధానాలను వెతుకుచున్నాము. ఈ ప్రశ్నలంటికి సమాధానము గృహములో నివసించు వారిలో దాగియున్నాయి. కుటుంబములోని సభ్యులు నిజముగా క్రైస్తవులైయుండి, ఆత్మ ఫలములు ఫలించున్నట్టయితే గృహము చిరకాలము నిలుచును, సంతోషముగా ఉంటూ, సంపూర్ణముగా ఉండును. "ఆత్మ ఫలములనగా" ఏమి? పౌలు వ్రాస్తు ఇలా అన్నాడు, "అయితే ఆత్మ ఫలములేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు" (గలతీయులకు 5:22, 23).

ఆత్మ ఫలముల యొక్క వేరువేరు రూపాలను గృహమునకు అన్వయించుట ద్వారా మనము నిజమైన క్రైస్తవులమైయుండినట్టయితే గృహము సంతోషముగా ఉండునని మన పాఠములో చూసాము. మనము ఆత్మ ఫలముల యొక్క ఏడవ లక్షణమునకు చేరుకొనియున్నాము: విశ్వాసము లేదా *నమ్మకత్వం దేవుని యొక్క దయకు కావలసిన మూలమును నమ్మకత్వం అందించును.* దేవుని సంతోషపరచుటకు గృహములో విశ్వాసం లేక నమ్మకత్వం మనకు అవసరం.

విశ్వాసమనేది క్రైస్తవ జీవితానికి మూలమనే ఆలోచన మనకందరికి బాగానే తెలుసు. పేతురు క్రీస్తునందలి విశ్వాసమును ఒప్పుకున్న తరువాత యేసు పేతురుతో, "ఈ బండపై నా సంఘమును కట్టుదును" అని అన్నాడు (మత్తయి 16:18). కాబట్టి క్రీస్తునందలి విశ్వాసము సంఘము యొక్క పునాదిలో భాగము. ఒకడు క్రైస్తవుడగుటకు మొట్టమొదటిగా విశ్వాసము (నమ్మకం) అవసరమైయున్నది (మార్కు 16:16; అపొస్తలుల కార్యములు 8:37; 16:31). అటు తరువాత, విశ్వాసమనే పునాదికి ఇతర గుణలక్షణములన్ని జతచేయబడినవి (2 పేతురు 1:5-7). అదేవిధముగా, విశ్వాసమనేది గృహము యొక్క పునాది అని మనము చెప్పవచ్చు.

ఏది ఏమైనప్పటికి, మనము దానికంటే కూడ ఎక్కువ చెప్పవచ్చును. విశ్వాసమనేది నిజమైన క్రైస్తవ కుటుంబానికి అలాగే దేవునిని సంతోషపరచు గృహమునకు పునాది వంటిదని రుజువుచేయుచూ ముందుకు వెళ్ళవచ్చు. దేవుడున్నాడనే జ్ఞానము లేకుండానే లేదా క్రీస్తుయొక్క ప్రసన్నత లేకుండ ఒక కుటుంబము సంతోషకరమైన గృహమును కొనసాగించవచ్చు. కాని ఏది ఏమైనప్పటికి విశ్వాసములేకుండా ఒక కుటుంబము దేవుని సంతోషపెట్టుచూ, ఆయనచే దీవించబడిన గృహముగా నుండుట అసాధ్యము (హెబ్రీయులకు 11:6 చూడు).

KJVలోని "విశ్వాసము" మరియు NASBలోని "నమ్మకత్వం" మరియు ఇతర తర్జుమాలలో విశ్వాసముగా తర్జుమాచేయబడగా పదము యొక్క లక్షణములేమిటి? *Pistis* అనునది సాధారణముగా "విశ్వాసము" కొరకు ఉపయోగించు పదమైయుంది. యేసు క్రీస్తు పట్ల చూపు "సంపూర్ణమైన నమ్మకము, సంపూర్ణమైన సమర్పణ, సంపూర్ణమైన విశ్వాసము, సంపూర్ణమైన విధేయత, అనే ఉద్దేశమును సూచించుచున్నది."[1]

దీనికి అదనముగా, ఈ పదమును మరియు దీనికి సంబంధించిన విశేషము *pistos* అనేది మనము ఇతరులతో కలిగియున్న సంబంధమునకు చెందినది. ఆ విధానములో *pistis* అనే పదము వ్యక్తికి మరియు వ్యక్తికి మధ్యగల సంబంధమునకు అన్వయించినప్పుడు ఈ పదము "నమ్మకత్వమునకు" సరిసమానమైనది. William Barclay ఈ క్రింది విధముగా చెప్పాడు,

> మనము ఎవరిపైనైతే పూర్తిగా ఆధారపడగలమో, లేదా పూర్తిగా వారు చెప్పినది నమ్మగలమో ఆ వ్యక్తి యొక్క విశ్వాసనీయత యొక్క మరియు ప్రామాణికత్వము యొక్క స్వభావము బట్టి … ఇది తరచూ సాధారణముగా కనిపించు మంచి తర్జుమా ఏదనగా *భక్తి*.[2]

అయితే బహుశ, "భక్తి" లేదా "నమ్మకత్వము" అను పదము ఈ వాక్యభాగము ఉపయోగించిన పదమును నిర్వహించుటకైన మంచి మార్గమైయుండవచ్చు.

విశ్వాసమనే లక్షణము దేవుని సంతోషపరచాలనుకున్న గృహములో తప్పక బోధించబడాలి మరియు ఖచ్చితముగా గృహములో మూడు ప్రాంతాలలో తప్పక ఆచరించబడాలి.

## బాధ్యతలను నెరవేర్చుటలోని విశ్వాస్యత

మొదటిగా, గృహము బాధ్యతలను నెరవేర్చుటలోని విశ్వాస్యతను ఉద్ఘాటించవలెను. *Pistos* అనే విశేషణము కొన్ని సార్లు బాధ్యతలను నెరవేర్చుటలో ఒకరు చూపించు విశ్వాస్యతకై ఉపయోగించబడింది – ఉదాహరణకు పనిలో ఒకని నమ్మకము. గృహనిర్వాహకుడు "నమ్మకమైననవాడై" ఉండవలెనని వాక్యము చెప్పుచున్నది (1 కొరింథీయులకు 4:2; "నమ్మకము"; KJV). తన యజమాని గృహము పట్ల కలిగియున్న నమ్మకమును "విశ్వాస్యతగా" చెప్పబడింది (మత్తయి 24:25; లూకా 12:42), తనకు అప్పజెప్పిన పనిని చక్కగా నెరవేర్చువాడు. "నమ్మకమైన మంచి" దాసుడుగా ఉండును (మత్తయి 25:21, 23 లూకా 19:17ను కూడ చూడు). అంతేగాక, ఎవరైతే సువార్త పరిచర్యను తుదముట్టించుదురో వారు "నమ్మకమైనవారుగా" పిలువబడుదురు.[3]

నేడు చాలా మంది పనివారు తమ పనిలో "నమ్మకమైన" వారిగా లేరు. నేడు అనేకమంది ఉద్యోగులు తాము పనిచేయటానికి లేదా సమయానికి పనిరావటానికి ఆధారపడదగిన వారము కాదని లేదా సమాయానికి రామని లేదా ఇతరులు తమను గమనించనప్పుడు కూడ పని చేస్తూనే ఉండేవారుగా అధారపడలేక ఉన్నామని చెప్పుచున్నారు.

మంచి ఉద్యోగులుగా ఉండటానికి కాలసిన ఈ రకమైన విశ్వాసనీయత మరియు రాజభక్తిని పిల్లలు ఎక్కడ నేర్చుకొనగలరు? గృహములోనే! వారు వీటిని ఉదాహరణలతోను ఆజ్ఞపూర్వకముగా మరియు అనుభవపూర్వకముగా నేర్చుకొందురు. వారికి చిన్నతనమునుండే కొన్ని బాధ్యతలను అప్పజెప్పవలసినదైయుంది. మరియు ఆ బాధ్యతలను పిల్లలు విశ్వాసముగా

మరియు నమ్మకముగా నేర్చవేర్చమని కోరవలెను.

### వివాహములోని సహజీవనం చేసేవారికి నమ్మకమైన వారై ఉండవలెను

రెండవదిగా, గృహములోని భాగస్వాముల మధ్య నమ్మకత్వం ప్రత్యేకంగా స్థిరపడాలి. వివాహమనేది పరస్పర నమ్మకముపై మరియు విశ్వాస్యత పై నిర్మించబడింది. ఒక పురుషుడు లేదా ఒక స్త్రీ తనను తాను కేవలము ఒకరికి మాత్రమే నమ్మకమైన వానిగా లేదా నమ్మకమైనదిగా ఉంచుకొంటానని ప్రమాణము చేసినప్పుడు ఆ ప్రమాణము మరణము వరకు నిలిచి యుండాలి. మన భర్త లేదా భార్యతో మాత్రమే తప్ప మరేవరితోను లైగింక సంబంధము కలిగియుండకుండా ఆ ప్రమాణము కాపాడును. భార్య లేదా భర్త ఆ ప్రమాణమును తృంచివేసినప్పుడు, మనము దానిని “వ్యభిచారము” అనగా – నమ్మకమునకు వ్యతిరేకమైనదిగా పిలుస్తాము.

వివాహ సమయంలో పెండ్లికుమారుడు మరియు పెండ్లి కుమార్తె ద్వారా చేయబడ్డ ప్రమాణాలు నేడు చాలా తరుచుగా భగ్నమగుచున్నవి. నేటి మన 21వ శతాబ్దంలో తన భాగస్వామి పట్ల నమ్మకముగా ఉండుట ఆశ్చర్యకరమైయుండవచ్చు. వాస్తవానికి ప్రజలు అవినీతిపరులుగా ఉండటానికి నేడు ప్రపంచము ప్రజలను అనేక విధాలుగా శోధించుచున్నది.

### వివాహపు జంటలో ఒకరియెడల ఒకరు ఎందుకు అపనమ్మకమైన వారుగా ఉందురు?

*సామాజిక ఆమోదము.* నేడు మనము వ్యభిచారమునకు మరియు జారత్వమునకు లొంగిపోవుచున్నాము, మరియు అనేకులతో సంబంధాలు కలిగి, మరియు తమ భర్తలను లేదా భార్యలను మోసపుచ్చుచున్న ప్రజల మధ్య జీవించుచున్నాము. మేలైనది చేయాలనే మన కోరిక బదులు, ఇతరుల వలే నుండుటకు సాటియైన ఒత్తిడిలో శోధించబడుచున్నాము. చాలా తక్కువగా చెప్పినను, వ్యభిచారమనేది తప్పుకాదని అనుకొనేలా దాదాపు పూర్తి గృహములోనే ఇతరులచే ఒప్పించబడుచున్నాము.

*సులువైన విడాకులు.* నేడు అనేక సమాజాలలో విడాకులనేవి అపకీర్తిగా పరిగణించబడుట లేదు. అది “కేవలము” విడాకులుగానే ప్రతిఫలము యిచ్చినట్టయితే వ్యభిచారమనేది అంత భయంకరమైన పాపముకాదని ఆలోచించబడుచున్నది.

*ప్రసార మాధ్యమ ప్రభావము.* వినోద మాధ్యమ ప్రసారాలు తరచుగా ఎటువంటి చెడు పర్యవసానాలు పొందని వివాహేతర సంబంధాలలోని మగ్నమైన జనులను గూర్చి చిత్రిస్తున్నాయి. అవి విడాకులకు లేదా మరియొక వివాహానికి దారితీయక పోయినా, వాటిని ఎంతో అందమైనవిగా, ప్రేమపూరితమైనవిగా, సంతృప్తికరమైనవిగా వివాహబంధానికంటె అధికమైన ఆనందకరమైనవిగా చిత్రీకరస్తారు..

*ఆకర్షించెడి బట్టలు మరియు ప్రవర్తన.* నేడు మనచుట్టూ ప్రజలనులు మనము వ్యభిచరించులాగున ఆశపుట్టించు దుస్తులు ధరించుచున్నారు మరియు వ్యవహరించుచున్నారు. ఆధునిక ఫాషన్స్ వ్యభిచారములను ప్రోత్సహించుటకు కావు. అనేక ఆధునిక శృంగారాన్ని సమ్మతించుచున్నాయి. ప్రజలు చాలా తరచుగా తమ ఎదుటి స్త్రీ పురుషులను ఆకర్షించు లేదా శోధించుటకు ఏర్పాటుచేయబడిన బట్టలను ధరించుదురు మరియు ఆ రీతిగా వ్యవహరించుదురు. నేడు ఈ లోకములో జీవించు మనుష్యుడు పాపము చేయాటానికైన శోధనను ప్రతిరోజు

ఎదుర్కొనుచున్నాడు.

**వివాహములోని జంట ఎందుకు నమ్మకమైన వారుగా ఉండవలెను?**

మనము అపనమ్మకమైన లేదా అవిశ్వాసులుగా ఉండుటకు లోకము మనలను శోధించుచున్నప్పుడు మనమెందుకు మన సహధర్మచారిణి లేదా సహధర్మచారికి నమ్మకమైన వారిగా ఉండవలెను?

*దేవుడు దానిని కోరుకొనుచున్నందున.* క్రైస్తవులైనవారు వివాహములో నమ్మకమైన వారిగా ఉండవలెను ఎందుకనగా దేవుడు వారు నమ్మకముగా ఉండవలెనని కోరుకొనుచున్నాడు. హెబ్రీయులకు 13:4, "వివాహము *అన్ని విషయములలో* ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మషమైనది గాను ఉండవలెను; వేశ్యా సంగులకును వ్యభిచారులకును దేవుడు తీర్పు తీర్చును" అని చెప్పుచున్నది. (నొక్కి చెప్పింది నాది.) బహుశ దేవునిని సంతోషపెట్టాలనుకునే వానికి ఆ కారణము సరిపోవుననుకుంటాను.

*భౌతిక సంబంధాల యొక్క పవిత్రతవలన* వివాహములోని లైంగిక సంబంధము పవిత్రమైనది కాబట్టి క్రైస్తవులమైన భార్య మరియు భర్తలము ఒకరికొకరము నమ్మకమైన వారిగా ఉండవలెను. ఇది ఒక నిజమైన దృష్టిలో భార్య భర్తలు ఇరువురు "ఏకము" చేసే క్రియ (మత్తయి 19:5) ఇది ఏకత్వమునకు గురుతు మరియు కారణము. వివాహములో విడాకులు పొందటానికి వ్యభిచారము ఒక్కటే న్యాయబద్ధమైన కారణముగా యేసు అనుమతించియున్నాడు (మత్తయి 19:9).

*మనము వాగ్దానము (ప్రమాణము) చేసినందున.* మనము నమ్మకముగా ఉందుమని మన సహధర్మచారిణితోను, సహధర్మచారితోను చెప్పియున్నాడు, కాబట్టి మనము నమ్మకమైనవారిగా ఉండవలెను. మనము మాట తప్ప కూడదు.

*పర్యవసానాలను బట్టి.* ఆత్మీయ అన్వయింపుకు మాత్రమే కాక, ఈ జీవితములో వ్యభిచారము వలన వచ్చు పర్యవసానాలను బట్టి మనము మన భాగస్వాములపట్ల నమ్మకమైనవారిగా ఉండవలసినవారమై యున్నాము. ఏంటా పర్యవసానాలు?

(1) వ్యభిచారము యొక్క పర్యవసనాలు. వివాహ బంధములో ఒకరు వ్యభిచారము చేస్తే దానివెంటనే ఏమి వచ్చును? ఇక్కడ రెండు అవకాశాలు కలవు.

ఒక అవకాశమేమంటే, *ఎవరూ కూడ దానిని గ్రహించరు.* వ్యభిచారమనేది అంత గమనించబడదనుకోండి అయినప్పటికి దాని యొక్క పర్యవసనాల వలన మాత్రమే సమస్యలుండును. వ్యభిచారము చేసిన వాడు తన మిగిలిన జీవితకాలమంతయు పాపభీతి యొక్క వేదనను అనుభవించవలసినవాడైయున్నాడు. వేరొక మనుష్యుని ఉపయోగించుటవలన కూడ సమస్యలుండును. వ్యభిచారము జరిగినపుడు అమాయకులైన వారి పట్ల మాత్రమే పాపము జరుగుటలేదు కాని ఈ అక్రమ సంబంధములో మరొక వ్యక్తిని భాగస్వామినికావించుట కూడ పాపము.

రెండవ అవకాశముమేమనగా – *అవిశ్వాసము అందరికి తెలియును.* అయితే అప్పుడేమౌతుంది? మరలా ఇక్కడ కూడ రెండు అవకాశాలు కలవు.

*విడాకులను నిషేదించబడుట సాధ్యము* ఏదిఏమైనప్పటికి, విడాకుల జరుగనప్పటికిని, వివాహ సంబంధంములు ఎన్నటికిని విడనాడనటువంటి కళంకమును శ్రమను పొందును.

విడాకుల వెంటవచ్చు రెండవ అవకాశము. కుటుంబములోని ఒకరి అవిశ్వాసతను బట్టి మరియు ఒక్కడు అవిశ్వాసియైన ఆ గడియను బట్టి కుటుంబమంతా శాశ్వతముగా ప్రభావానికి లోనగును. యేసు విడాకులను అనుమతించాడేగాని ఆయన దానిని ప్రోత్సహించలేదు.

(2) విడాకుల యొక్క పర్యవసానాలు. "స్వేచ్ఛాపూర్వకమైన" ఈ కాలములో కూడ అనేక సమాజాలలో, వ్యభిచారము అధికారికముగా చిన్నచూపు చూడబడెను మరియు పరిశోధనల ప్రకారము నేడు అనేక వివాహములు ముక్కలగుటకు కారణములు విడాకులు. కాబట్టి వివాహములో ఒకరు వ్యభిచారానికి పాలుపడితే దానివెంటే విడాకులు సంభవించును. వ్యభిచారము వలన విడాకులు సంభవించినప్పుడు ఇరు వర్గాలవారికి అనగా అపరాధమైనవారికి మరియు అమాయకులైన వారికిని అలాగే ఇతరులు విడాకులవలనైనను పర్యవసనాలను ఎదుర్కొనక తప్పదు.

*"అపరాధి" పరిస్థితేంటి?* యేసు ఈ ప్రశ్నపై చాలా స్పష్టతను కలిగియున్నాడు, కాని ఆయన బోధ కాస్త కష్టమైనదిగా ఉంది (మత్తయి 19:19 చూడు). ఇంకా, విడాకులలో తన కుటుంబాన్ని విడిచిపెట్టాలనుకునే వ్యక్తి పిల్లలకు జీవన పోషణం చెల్లించవలసిన వాడైయున్నాడు. ఈ అధనపు ఆర్థికచెల్లింపులు తన జీవితములో మరియు అనేక సంవత్సరాల వరకు అతనిపై ఒక భయంకరమైన ఆర్థిక భారమును మోపవచ్చు. అంతేగాక తల్లిదండ్రులలో ఒకరు తమకు ప్రీతి పాత్రమైన పిల్లలను కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులలో మాత్రమే చూచుకోనే అవస్థ కలుగజేయును.

అవిశ్వాసియైన భాగస్వామి పెళ్ళిచేసుకుంటే ఎలా ఉండును? ఒక వ్యక్తి తను అక్రమ సంబంధము కలిగియున్న స్త్రీని వివాహము చేసుకొనుట నిర్ణయించుకొవచ్చు, కాని అటువంటి వివాహము – అనగా కేవలము వ్యామోహముపై ఆధారపడిన వివాహము విజయవంతము కాగలదా? పెళ్ళైనవారితో అక్రమ సంబంధమును పెట్టుకొనుటకు అంగీకరించినప్పుడు, అతడు/ఆమె నమ్మకముగా ఉండునని ఎట్లు నమ్మకము కలిగియుండగలదు? అదే విధముగా ఆమె అతనిని ఎలా నమ్మగలదు? అతడు తన యొక్క మొదటి భార్యపట్ల అవిశ్వాసియై యున్నాడు; అతడు తిరిగి రెండవ భార్యకు ఎట్లు నమ్మకముగా ఉండగలడు? అతడు ఆమెను పెండ్లిచేసుకున్న చేసుకోకపోయిన, లేదా వేరేవారిని చేసుకున్న ప్రమాణాల ప్రకారము రెండవ వివాహము మొదటి వివాహముల కంటే చాలా తక్కువ విజయవంతమైనవని అతడు అర్థము చేసుకొనవలసినవాడై యున్నాడు.

*"నిరపరాధి" (అమాయకులైనవారి) యొక్క పరిస్థితేంటి?* వ్యభిచారముతో భాగములేని వ్యక్తి తను అపరాధినని అనుకుంటాడు కాని వాస్తవానికి అమాయకులైన వారు లేదా "నిరాపరాధి" కూడ అపరాధిగా భావించవలెను. ఉదాహరణకు, కొన్ని సందర్భాలలో, భార్య నిజముగా అంత ఎక్కువ అమాయకురాలు కాకపోవచ్చు కాని ఆమె తన అవిశ్వాసియైన భర్తను మరోక స్త్రీ చేతులలోనికి నడిపించును. ఏది ఏమైనప్పటికి ఆమె లేదా అతను పూర్తిగా అమాయకులైవుండిననూ కొన్ని సార్లు తప్పుచేసిన భాగస్వామి "నేనేం చేశాను, నేను ఏం చేయలేకపోయాను, నా సహచారుణి లేదా సహచరుడు వ్యభిచారము చేసే విధముగా నేను చేసిందేంటి?" అని ఆశ్చర్యపడవచ్చు – వాస్తవానికి వివాహము ముక్కలైన ప్రతిసారి ఈ వివాహములోని స్త్రీ పురుషులు తాము విఫలమైనవారిగా – జీవితములో ఒక ప్రాముఖ్యమైన విషయములో విఫలమైన వారని అనుకొందురు.

భాగస్వాములలో ఏ ఒకరు అమాయకులైనను, విడాకులు ఎప్పుడు కూడ మేలైన జీవితాన్ని అందించలేవు. విడాకులవలన ముక్కలైన వారి జీవితాలలో ఆర్థిక ఇబ్బందులు, పిల్లలను పెంచుటలో, కొన్ని సమస్యలు, పిల్లలు వున్నట్టయితే ... అవివాహితులుగా ఉండటానికి సర్దుకపోవుటలో కొన్ని కష్టాలుంటాయి ... మరొక భాగస్వామి లేదా సహచారిణి కనుగొనుట కొంత సందిగ్ధావస్థ ఏర్పడును. విడాకుల వలన విడిపోయిన భాగస్వామి రెండవసారి మంచి మేలైన వివాహ భాగస్వామి కలిగియుండటానికి ఎట్లు నమ్మగలడు? విడాకులలో ఒక అన్యాయమైన విషయం ఏమనగా, "అమాయకులైన భాగస్వామికి" ఎప్పుడు చాలా పెద్దవైన ఇబ్బందికర పరిస్థితులు ఎదురవ్వుటయే తరచూ విడాకులవలన వచ్చు ఫలితము. ఏదిఏమైనప్పటికి, ఆ సమస్యలన్ని కూడ "అపరాధియైన సహచారి లేదా సహచరుని" వలన కలిగించబడినదై యుండవచ్చు.

*అమాయకులై తటస్థనముగా ఉన్నవారి పరిస్థితేంటి?* సాధారణముగా, విడాకులవలన విడిపోయిన భార్యభర్తల పిల్లలులు ప్రభావితము చేయబడతారు. దీనికి అదనముగా విడాకులనేవి భార్య మరియు భర్త ఇరువురి తల్లిదండ్రులపై కూడ ప్రభావాన్ని చూపుతాయి. వీటి వలన కొన్నిసార్లు అమ్మమ్మలు తాతయ్యలు కూడ ప్రభావితము చేయబడతారు. అంతేకాక, సంఘము, సమాజము కూడ విడాకుల యొక్క ప్రభావానికి గురి అవుతాయి. విడాకులవలన అందరూ బాధపడుదురు.

ప్రతిసారి విడాకులను ఖండించాలని లేదా "అమాయకులైన భాగస్వాములకు" విడాకులు పొంది తిరిగి వివాహము చేసుకొనడానికి అధికారము ఉన్నదా లేదా అని ప్రశ్నించుటకు ఈ పాఠము యొక్క ఉద్దేశము కాదుకాని వ్యభిచారము యొక్క పర్యవసానాలను చూపుటయే ఈ పాఠము యొక్క ముఖ్య ఉద్దేశము. *వివాహ భాగస్వాములలో ఎవరో ఒకరి అవిశ్వాసమే అనేక సమస్యలకు కారణము!* "వ్యభిచరింపకూడదు" (నిర్గమకాండము 20:14; రోమీయులకు 13:9 చూడు) అని దేవుడు అన్నాడు. ఇది మన మంచి కోసమే!

## దేవునికి నమ్మకమైనవాడుగా ఉండు

మూడవదిగా, గృహము దేవునికి విధేయమైనదిగా స్థిరము కావలెను. "దేవుని మరియు ఒకరినొకరు ప్రేమించుకొనే వారికే వివాహము"[4] అని థామస్ బి. వారన్ అన్నాడు. గృహము ఎల్లప్పుడు దేవునికొరకైన ప్రేమను మరియు దేవునికి నమ్మకమైనవారిగా ఉండుటను ప్రత్యేకపరచి చూపుచూ ఎల్లప్పుడు దానిని ఉద్ఘాటించవలెను. తల్లిదండ్రులు పిల్లలపట్ల కలిగిన బాధ్యతలలో దేవునికి నమ్మకమైనవారిగా ఉండుటను ఉద్ఘటించుట చాలా ప్రాముఖ్యమైన బాధ్యత. క్రైస్తవులైన తల్లిదండ్రులు తమ విశ్వాసాన్ని నమ్మకాన్ని తమ పిల్లలకు అందచేయవలసిన బాధ్యతను కలిగియున్నారు. అది ఎట్లు?

### బోధించుట ద్వారా

క్రైస్తవులమైన తల్లిదండ్రులమనగా మనము మన పిల్లలకు బోధించేటప్పుడు, వారికి ఉపదేశించేటప్పుడు మనము మన నమ్మకాన్ని వారికి సంక్రమింపచేయాలి. ప్రతి విధానములోను ఎల్లప్పుడు కూడ మనము వారికి బోధించవలెను. ద్వితీయోపదేశకాండము 6:6, 7లో దేవుడు ఇశ్రాయేలీయుల విషయములో ఇశ్రాయేలీయుల తల్లిదండ్రులు చేయాలని

కోరుకున్న దానిని మనము కూడ చేయాలి:

> నేడు నేను నీ కాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి, నీ యింట కూర్చుండునప్పుడును త్రోవను నడుచునప్పుడును పండుకొన్నప్పుడును లేచినప్పుడును వాటినిగూర్చి మాటలాడవలెను; సూచనగా వాటిని నీ చేతికి కట్టుకొనవలెను.

ఆ బోధించే విధానము కూడ కొన్ని ప్రత్యేక ప్రాంతాలలో మరియు కొన్ని ప్రత్యేక సమయాలలో జరగవలసినదైయుంది. అదేవిధముగా అది "ఎక్కడైనా ఎప్పుడైనా" అనగా ఎప్పుడు అవసరమైతే అప్పుడు జరగాల్సి ఉంది. అనుకోకుండా లేదా జరిగే ఉపదేశము ప్రభావితమైనదిగా ఉండును. అనేక కార్యకలాపాలలో సంబంధము కలిగిన ఏ పరిస్థితులలోనైనా ఉపదేశించే అవకాశము రావచ్చు.

**ఉదాహరణల ద్వారా**

క్రైస్తవులైన తల్లిదండ్రులు నమ్మకమును కేవలము ఉపదేశము ద్వారానే కాక ప్రత్యేకముగా మాదిరిని కనపరచి బుర్రలోనికి ఎక్కించుదురు. పిల్లలు రోజు రోజు లేదా వారము వారము తాము గమనించు ముఖ్యమైనవాటినుండి ఎక్కువగా నేర్చుకుంటారు. ఉదాహరణకు, తల్లిదండ్రులకు "విశ్వాసము" ఎంత ప్రాముఖ్యమైనది ఎంత తరచుగా తమ తల్లిదండ్రులు బైబిల్ చదువుతారు అనుదాన్నిబట్టి, పిల్లలు ఎదుగుచుండగా వారేమి చేయాలో ఎలా ఉండాలో, దేనిని బట్టి తల్లిదండ్రులు వారిని ప్రోత్సహిస్తారో, ప్రత్యేకముగా వారి జీవితాలలో వారు సంఘానికి ఇచ్చే ప్రాముఖ్యతను బట్టి చివరకు చిన్నపిల్లలు కూడ తల్లిదండ్రుల జీవితంలో "విశ్వాసము" ఎంత ప్రాముఖ్యమైన స్థానం కలిగి ఉందో చెప్పగలరు. క్రైస్తవులు సంఘమునకు నమ్మకముగా ఉండకుండ దేవునికి నమ్మకంగా ఉండలేరు! *కుటుంబములో దేవునికి భక్తిని అగుపరచవలెను అనుకున్నట్టయితే మనం సంఘమునకు తప్పక హాజరగుటలోను మరియు ఇచ్చుటలోను నమ్మకమైన వారముగా ఉండుట ప్రారంభించవలెను.*

## ముగింపు

"నమ్మకత్వం" అనేది "భక్తిగా" ఉండుట. గృహములో మనము ఒప్పుకున్న బాధ్యతలను నెరవేర్చుటలో మనము నమ్మకమైన వారముగా ఉండవలెను. మన వివాహ ప్రమాణాలకు, దేవునికి నమ్మకంగా ఉండవలెను. ఈ రకమైన నమ్మకత్వం పై దేవుని సంతోషపరచు గృహమును నిర్మించవచ్చు.

దీనికి ప్రతిగా, ఈ రకమైన నమ్మకత్వం లేకుండ – అనగా మన పనులలో, వివాహములో, విశ్వాసములో నమ్మకత్వం గలవారుగా లేకుండా – దేవునిని సంతోషపరచే మార్గములేదు. ఎవరైతే తమకు అప్పజెప్పిన నిర్వాహణలో నమ్మకమైనవారిగా ఉండరో, తమ వివాహములో నమ్మకమైనవారిగా నుండరో, మరియు దేవునికి నమ్మకమైన వారిగా నుండరో వారు ప్రశ్చాతాపపడని మారుమనస్సునొందితేనే గాని రక్షించబడరు. ప్రకటన 21:8 ప్రకారము ఎవరైతే పరలోకములో తమ గృహమును కలిగియుండరో వారు "నమ్మకము లేనివారు" ("అవిశ్వాసులు"; RSV). ఈ పదము ఈ పాఠములో మనము గృహమునకు అన్వయించిన పదానికి సాధారణముగా వ్యతిరేకమైనది.

దేవునికి నమ్మకమైనవారిగా జీవించుటను ప్రారంభించుటకు మీరు విశ్వాసమును కలిగియుండవలసిన వారైయున్నారు. క్రీస్తునందు నమ్మకముగా ఉండుడి. నమ్మిన తరువాత నీవు విధేయుడవైయుండవలసిన వాడవైయున్నావు.

**నమ్మకము**

"అయితే క్రీస్తు కుమారుడైయుండి, ఆయన యింటిమీద నమ్మకముగా ఉన్నాడు; ధైర్యమును నిరీక్షణవలన ఉత్సాహమును తుదమట్టుకు స్థిరముగా చేపట్టినయెడల మనమే ఆయన యిల్లు" (హెబ్రీయులకు 3:6).

---

సూచనలు

[1]William Barclay, *Flesh and Spirit: An Examination of Galatians 5:19-23* (Grand Rapids, Mich.: Baker Book House, 1962), 107-8. [2]Ibid., 108. [3]1 తిమోతి 1:12; 2 తిమోతి 2:2; 1 కొరింథీయులకు 4:17; ఎఫెసీయులకు 6:21; కొలొస్సయులకు 1:7; 4:9; 1 పేతురు 5:12; 3 యోహాను 5. (Barclay, 109-10.) [4]Thomas B. Warren, *Marriage Is for Those Who Love God - and One Another* (Fort Worth, Tex.: Warren Publications, 1962).